# హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ ఒక్కటేనా?

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్, న్యూస్‌టుడే:** హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ ఒక్కటే కాదని, ముషీరాబాద్, అంబర్‌పేట, పాతబస్తీ లాంటి ప్రాంతాల్లోని బస్తీలు కూడా హైదరాబాద్‌లో భాగమేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైటెక్ సిటీలోనే మౌలిక వసతులు కల్పించి, బస్తీలను విస్మరించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 80శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తుందని చెప్పారు. కానీ నగరంలో నిధులు లేక పనులు ఆగిపోయాయని విమర్శించారు. మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్‌పేట డివిజన్‌లో మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డితో కలిసి పాదయాత్ర చేశారు. తొమ్మిదేళ్లు గడిచినా రెండు పడక గదుల ఇళ్లు రాక నిరుపేదలు ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర జనాభాలో 30శాతం ఒక్క హైదరాబాద్‌లోనే ఉన్నా.. మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. సికింద్రాబాద్ పాత రైల్వే స్టేషన్‌ను రూ.700కోట్లతో ఆధునీకరిస్తున్నామని తెలిపారు.



రుణం మంజూరు చేయిస్తానని ఇస్త్రీ దుకాణ నిర్వాహకుడికి హామీ ఇస్తున్న కిషన్‌రెడ్డి

**పద్మారావునగర్:** అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు కిషన్‌రెడ్డి సూచించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా హమాలీ బస్తీలోని విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పద్మారావునగర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా డివిజన్‌లలోని సమస్యల కార్పొరేటర్లు, నాయకులను అడిగి తెలుసుకున్నారు. అవి పరిష్కారయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

● అనంతరం హమాలీబస్తీ, వెంకటాపురంకాలనీ, జయప్రకాష్‌నగర్, బోయిగూడ, మేకలమండి, భోలక్‌పూర్, రామస్వామి కంపౌండ్, సీసీనగర్‌లలో పాదయాత్ర చేపట్టారు. చిరు వ్యాపారులను కలిసి రుణం కావాలా? అని అడిగారు. వారు కావాలని చెప్పడంతో రూ.10వేలను ప్రధానమంత్రి స్ట్రీవెండర్స్ పథకం ద్వారా రుణాలు మంజూరు చేయించాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్లు దీపిక, సుచిత్ర, సరళ, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ఆనంద్‌యాదవ్, హరినాథ్‌నాయి, ఉమేష్ పాల్గొన్నారు.

**రెజిమెంటల్‌బజార్:** రాంగోపాల్‌పేట డివిజన్‌లోని జీరా ప్రాంతంలో స్థలంలో రెండు పడక గదుల ఇళ్లను కట్టించేలా కృషిచేయాలని కోరారు. ఓల్డ్ గ్యాస్‌మండి వద్దనున్న ఆదయ్య మెమోరియల్ స్కూల్ శిథిలావస్థలో ఉండడంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



సమస్యలు తెలుసుకుంటున్న కిషన్‌రెడ్డి

# ఆఫీసర్లు సమర్థులే.. నిధుల్లేక పనులు జరగట్లే

- హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ ఒక్కటే కాదు
- బన్సీలాల్‌పేట పాదయాత్రలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**పద్మారావునగర్/సికింద్రాబాద్, వెలుగు:** హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ ఒక్కటే కాదని, పాతబస్తీ, ముషీరాబాద్, అంబర్‌పేట వంటి ప్రాంతాల్లోని బస్తీలు కూడా ఇందులో భాగమేననని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. హైటెక్ సిటీని మాత్రమే అభివృద్ధి చేసి వేలాది బస్తీలను విస్మరించడం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్ర ఆదాయంలో 80 శాతం ఇక్కడి నుంచే వస్తుందని, కానీ నిధులు లేక అభివృద్ధి పనులు నిలిచిపోవడం బాధాకరం అన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా జీహెచ్ఎంసీలోని కాంట్రాక్టర్లు ధర్నాలు చేసే పరిస్థితికి తీసుకురావడం దౌర్భాగ్యం అని విమర్శించారు. మంగళవారం బన్సీలాల్‌పేట డివిజన్‌లో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డితో కలసి కిషన్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. మొదట డా.బీఆర్.అంబేద్కర్‌వర్ధంతి సందర్భంగా హమాలీబస్తీలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పద్మారావునగర్ కామకోటి ఆడిటోరియంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, రెవెన్యూ, వైద్య, విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్పొరేటర్లు, లోకల్ లీడర్లు కిషన్‌రెడ్డి దృష్టికి తెచ్చిన బస్తీల్లోని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హమాలీబస్తీ, వెంకటాపురం కాలనీ, జయప్రకాశ్ నగర్, బోయిగూడ, మేకలమండీ, భోలక్‌పూర్, రామస్వామి కాంపౌండ్, సీసీ నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..అన్ని శాఖల్లో సమర్థమైన అధికారులు, సిబ్బంది ఉన్నా నిధులు లేక పనులు ముందుకు సాగడం లేదన్నారు. 9 ఏండ్లుగా డబుల్ బెడ్రూం ఇండ్లు రాక ఎంతో మంది నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రాష్ట్రజనాభాలో 30 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నారని, మౌలిక వసతులు కల్పించడంలో కేసీఆర్‌ప్రభుత్వం విఫలమైందన్నారు. కిషన్‌రెడ్డి వెంట మర్రి పురూరవరెడ్డి, మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యాంసుందర్, కార్పొరేటర్లు ఉన్నారు.

V6 వెలుగు Wed, 07 December 2022 https://epaper.v6velugu.com/c/71069981

# ప్యాచ్ వర్క్‌లు చేయండి

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బంజారాహిల్స్: తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్లు వేసిన తర్వాత రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని చాలా చోట్ల ప్యాచ్‌వర్క్‌లు చేయాల్సిన అవసరాన్ని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారని తన పాదయాత్రలో కూడా అడుగడుగునా రోడ్ల గుంతలు కనిపిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం ఆయన బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ఎన్బీటీనగర్, ఎన్బీ నగర్, అంబేడ్కర్‌నగర్, ఉదయ్‌నగర్, సింగాడికుంట తదితర ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జలమండలి జీఎం హరిశంకర్, డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి, షేక్‌పేట తహసీల్దార్ రామకృష్ణ, ఈఈ విజయ్‌కుమార్‌తో కలిసి బస్తీ యాత్ర చేపట్టారు. స్థానికులను పలకరిస్తూ ఆయన పాదయాత్ర సాగింది. అంతకుముందు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో భాగంగా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకొని వాటిని పరిష్కరించే దిశలో కృషి చేయాలన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఇప్పటి వరకు ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని తహసీల్దార్‌ను అడిగి ఆ వివరాలు తెలుసుకున్నారు. అలాగే కొత్త రేషన్ కార్డులు ఎన్ని ఇచ్చారని కూడా సంబంధిత అధికారులను ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. తనకు కేటాయించే ఎంపీ నిధులు పార్లమెంటు మొత్తానికి వినియోగించాల్సి ఉంటుందని వెల్లడించారు. అయితే స్థానిక అధికారులతోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, వాటిని అమలు చేయడంలో భాగంగా ఈ పర్యటన చేపడుతున్నామన్నారు.

నాయకులుగా ప్రొటెక్ట్ చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నారు.



# సనత్ నగర్‌లో ఎగిరేది బీజేపీ జెండానే

**• కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** సనత్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ పాగా వేస్తుందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. మంగళవారం రాంగోపాల్ పేట డివిజన్‌లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే మర్రిశశిధర్ రెడ్డి, ఇతర నాయకులు ఆయనతో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో అధికారులు పారదర్శకత వహించాలన్నారు. కార్యకర్తలు సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో వీర హనుమాన్ దేవాలయం నుండి రాణిగంజ్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్, విక్టోరియా గంజ్, పాత బోయిగూడ, పాత గ్యాస్ మండి మీదుగా మార్కెట్ డివిజన్ ప్రాంతాల్లో కిషన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.